నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజల సమస్యలను మరింత వేగంగా పరిష్కరించేందుకు 1100 నంబర్‌తో కాల్ సెంటర్‌ను కూడా ప్రభుత్వం ప్రారంభించిందని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా మీ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చును. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 28 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

రాజంపేటలో..

కాసుల వర్షం కురిపిస్తున్న.. బెల్ట్ దందా.!

- ఒక్కొక్క షాపు నుండి రూ.15వేలు నుండి 17వేలు వరకు వసూళ్లు..
- ప్రతి గ్రామంలోనూ దర్జాగా బెల్ట్ షాపులు
- నిర్వాహకులకు పుష్కలంగా రాజకీయ అండదండలు
- ఒక్కొక్క మద్యం బాటిల్ పై రూ 20 నుంచి 40 వరకు వసూలు చేస్తున్న వైనం
- కొరవడిన పర్యవేక్షణ.. నిద్రావస్థలో అబ్కారీ శాఖ

రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్టు షాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఉత్తర ప్రగల్భాలు పలుకుతుంటే మరో పక్క ఎక్సైజ్ సిబ్బంది బెల్టు షాపులను మూడు పువ్వులు డజన్ కాయలుగా పెంచి పోషిస్తున్నాయన్న విమర్శలు రాజంపేట పట్టణ కేంద్రంలో జోరుగా వెల్లువెత్తుతున్నాయి. ప్రతి గ్రామంలో బెల్టు షాపులు దర్శనమిస్తూ ఎక్సైజ్ శాఖకు సవాల్ విసురుతున్నాయి.

4 లో

- విశాలాంధ్ర-రాజంపేట

మతసామరస్యం అత్యవసరం: ఇస్కఫ్

వార్త మెయిన్‌లో..

కుహూ.. కుహూ.. స్వరాల మాలిక

- ఇదే వసంత గీతిక

వసంతమాసం ఆగమనం నేపథ్యంలో ప్రత్యేకం

విశాలాంధ్ర-పులివెందుల: వసంత రుతువు మొదలవగానే ఉరుములు మెరుపులు పెను గాలులు వానలు వస్తాయి. దీంతో మోడుబారినవన్నీ చిగుళ్ల వేస్తాయి. ప్రకృతి సౌందర్యంగా మెరుస్తుంది. ఇదే సమయంలో కోయిల కూతపెడుతుంది. అందుకే ఒక కవి కుహూ స్వరాల మాలిక- ఇదే వసంత గీతిక అన్న పాట రాశారు. ఇది హిందూ పంచాంగం ప్రకారం మార్చి లేదా ఏప్రిల్ నెలలో ప్రారంభమవుతుంది. ఇది శీతాకాలం ముగిసి వేసవి ప్రారంభానికి ముందు వచ్చే కాలం. భారతీయ కాలగణనలో ఒక రుతువు వసంత రుతువులో వచ్చే మాసాలు. ఇది సాధారణంగా చైత్ర మాసం, వైశాఖ మాసం లుగా పరిగణించబడుతుంది. ప్రకృతి అంతా సౌందర్యంగా ఉంటుంది. అందుకే ఓహెూ ఓహెూ వసంతమా.. నవ మోహన జీవన వికాసమా.. సుమ బాల పరిమళ విలాసమా అంటూ ఒక కవి జానపద గేయం రాశారు. భారతదేశంలో వివిధ కాలాలలో వాతావరణంలో ఏర్పడే మార్పులను బట్టి సంవత్సరాన్ని ఆరు రుతువు లుగా విభజించారు. వాటిలో ఒకటి వసంత రుతువు. వసంత రుతువులో చెట్లు చిగురిస్తాయి. ఉగాది పండగతో ఈ రుతువు ఆరంభం అవుతుంది. చైత్ర, వైశాఖ మాసంలలో చెట్లు చిగురించి పూవులు పూయు కాలం. వసంత రుతువు శీతలం నుండి వేసవికి మారే కాలం మధ్యలో సమశీతల మండల ప్రాంతంలో ఉత్తరార్ధగోళంలో మార్చి-ఏప్రిల్, అలాగే దక్షి ణార్ధగోళంలో సెప్టెంబర్-అక్టోబర్‌లో వస్తుంది. భారతీయ పురాణాలలో వసంత రుతువు సరస్వతి నేర్చుకునే దేవతకి ఇష్టపడే కాలంగా పరిగణించబడుతుంది, దీనిని "వసంత రు తువు దేవత" (శారద) అని కూడా పిలుస్తారు. ఆసియా ఆధ్యాత్మికతలో వసంతరుతువులో హపు మూలకంతో సంబంధం కలిగి ఉంటుం ది. ఆకురాల్చే చెట్లు దొరికిన చోట ఆకులలో రంగు మార్పు సంభవిస్తున్నప్పటికీ, ప్రపంచం లోని వివిధ ప్రాంతాలలో రంగు వసంత రు తువు ఆకులు గుర్తించబడతాయి. చెట్లపై ప సుపు, నారింజ ఎరుపు ఆకులతో వసంత రు తువు దృశ్యం నేలమీద పడిపోతుంది. మధ్యయుగ కాలంలో 12వ శతాబ్దం నాటికి దాని వాడకానికి అరుదైన ఉదాహరణలు ఉన్నాయి, కానీ 16వ శతాబ్దం నాటికి ఇది సాధారణ వాడుకలో ఉంది. వసంతంలో చెట్లు, మొక్కలు పూలతో ముస్తాబవుతాయి. ప్రకృతి అందంగా మెరుస్తుంది. వసంత రుతువును ఆరో గ్యానికి మంచిదిగా భావిస్తారు. ఇది సమతు ల్యమైన ఉష్ణోగ్రత కలిగి ఉంటుంది. హెూలీ - రంగుల పండుగ, వసంత రుతువు ప్రారం భంలో జరుగుతుంది. ఉగాది తెలుగు నూతన సంవత్సరం చైత్ర మాసంలో ప్రారంభమ వుతుంది. శ్రీరామనవమి - రాముని జన్మోత్సవం కూడా వసంత మాసంలో ఉంటుంది. వేదాల ప్రకారం వసంతం రుతురాజు అని పిలవబడుతుంది, అన్ని రుతువులకు రాజు. ఇది సౌందర్యం, ప్రేమ, కొత్త ప్రారంభాలగా పరిగణించబడుతుంది. ప్రకృతి పరంగా పుడమి తల్లికి ఇన్ని ప్రయోజనాలు ఉన్న వసంత మాసాన్ని ఆస్వాదిద్దాం.

ప్రవేటు టీచర్ల మెడపై అడ్మిషన్ల కత్తి.!

- యాజమాన్యం ఒత్తిడితో ఉపాధ్యాయుల వెట్టిచాకిరీ
- టార్గెట్ పూర్తయితేనే ఉద్యోగం
- వేసవి సెలవుల్లో కూడా తప్పని తిప్పలు

విశాలాంధ్ర-గాలివీడు: జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులపై అడ్మిషన్ల కత్తి వేలాడుతోంది. 2025-26 సంవత్సరానికి ప్రవేశాల టార్గె ట్ విధిస్తున్నాయి. పిల్లలను చేర్పి స్తేనే కొలు వు ఉంటుందని లేకుంటే భద్రత భరోసా ఇవ్వమని యాజమాన్యాలు తేల్చి చెబుతున్నాయి. దీంతో తమ కొలువులు ఉంటా యో, ఊడుతా యో తెలియని పరిస్థితుల్లో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి అడ్మిషన్లకోసం తల్లిదం డ్రులను ప్రాధే యపడుతున్నారు. బోధనతో పాటు అదనపు తరగతులు, శనివారం, ఆదివారం సెలవు వచ్చిందంటే పాఠశాల అడ్మిషన్లుకోసం యాజ మాన్యాలు వేధించడం తో కొందరు మానసి కంగా శారీరకంగా తమ జీ వితం నష్టపోవా ల్సి వస్తుందని ఆందో ళన చెందుతున్నారు. మార్కెటింగ్ ఎగ్జిక్యూ టివ్ లాగా అడ్మిషన్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.



2 లో

వేసవి సెలవుల్లో కూడా తప్పని తిప్పలు..

జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల టీచర్ల తెల్లారేసరికి క్యాంపెయినింగ్ పేరుతో రోడ్డు ఎక్కుతున్నారు. పాఠశాలలోని సౌకర్యాలు,మీ పిల్లలను చేర్పిస్తే ఉజ్వల భవిష్యత్ అందిస్తామంటూ తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కనీసం వేసవి సెలవుల్లో కుటుంబం తో సరదాగా గడుపుదామనుకున్న ప్రవేటు టీచర్లకు ఉన్న ఉద్యోగం ఊడిపోకుండా ఉండేందుకు అడ్మిషన్ల వేటలో రోడ్డున పడ్డారు. అడ్మిషన్లు చేయకపోతే కాస్తోకూస్తో వచ్చే జీతం ఈ ఉద్యోగం ఊడిపోతుందని భయంతో ఉపాధ్యాయులు మార్కెటింగ్ ఏజెంట్ అవతారమెత్తి కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

- నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి
- ప్రొఫెసర్ రాజశేఖర్

వార్త మెయిన్‌లో..

హైకోర్టు ఆర్డర్‌ను తుంగలో తొక్కిన అధికారులు

- గుడి పేరుతో గ్రామంలో చిచ్చు పెడుతున్న అగ్రకులాలకు చెందిన నాయకులు

విశాలాంధ్ర-ఖాజీపేట: ఖాజీపేట మండల పరి ధిలోని పుల్లూరు గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిని 301. 305 సర్వే నంబర్‌లో గ్రామకం ఠం కావడంతో పుల్లూరులో గ్రామస్తులు క్రిస్టి యన్స్ కావడంతో అక్కడ కొంతమంది రాజకీ య దురుద్దేశంతో ఆంజనేయ స్వామి గుడిని కట్టాలని అగ్రవర్ణాల వారు మా గ్రామంలోకి ప్రవేశించి పైన తెలిపిన సర్వే నెంబర్లలో ఒక్క సెంటు స్థలము కూడా లేకపోవడం లేకపోగా గ్రామస్తులు అడ్డుకున్నారు.

2 లో

గజరాజుల నుండి పంటలను కాపాడాలి

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: గత కొంత కాలంగా రాష్ట్రంలో ఏనుగుల భీభత్సం ఎక్కువైందని, వీటి బారినుండి ప్రజలను,పంట పొలాలను కాపాడాలని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేంపల్లిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అడవుల్లో ఆహారం,నీటి కొరత కారణంగా,వివిధ ఏనుగుల గుంపుల మధ్య పోరాటం కారణంగా అడవుల నుండి ఏనుగులు సమీపంలోని గ్రామాల్లోకి రావడం, పంటలు ధ్వంసం చేయడం, కనిపించిన మనుష్యులను తొండంతో విసిరి వేసి చంపడం,లేదా కాళ్ళతో తొక్కి చంపడం చేస్తున్నాయన్నారు. 2025 జనవరి అక్టోబరు 1న తిరుపతి జిల్లా,చంద్రగిరి మండలం, కందులవారిపల్లి ఉపసర్పంచ్, టీడీపీ మండల నాయకుడు రమేష్ చౌదరిని ఏనుగులు కాళ్ళతో తొక్కి చంపాయన్నారు. ఇదే సంవత్సరం ఏప్రిల్ 4న తిరుపతి జిల్లా చిన్న గొట్టిగల్లు మండలం ,చిత్తే చర్ల పంచాయితీకి చెందిన 65 యేండ్ల రైతు సిద్ధయ్య మిరప పంటకు నీరు కట్టి వస్తుండగా ఆయనను తొక్కి చంపాయన్నారు. ఉమ్మడి చిత్తూర్ జిల్లాలోని కుప్పం, పలమనేరు, పుంగనూరు, చంద్రగిరి నియోజకవర్గాలలో విజయనగరం జిల్లాలో, రాష్ట్రం లోని అనేక ప్రాంతాలలో ఏనుగుల దాడులు తరచుగా జరుగుచున్నాయని తెలిపారు. 2011నుండి నేటివరకు ఒక్క ఉమ్మడి చిత్తూర్ జిల్లా లోనే ఏనుగుల దాడిలో 23 మంది చనిపోయారు.అనేక మంది గాయపడ్డారు.233 ఎకరాలలో పంట నాశనమయిందన్నారు. దాదాపు పహాల్గాం మృతుల సంఖ్య తో సమానంగా ఏనుగుల దాడిలో మృతుల సంఖ్య వుండడం శోచనీయమన్నారు.

ప్రజలకు కంటి మీద కునుకు లేదు..

కర్నాటక రాష్ట్రం నుండి ఈ సమస్య పరిష్కారం కోసం ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తెచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో తెలియకుండా వుందన్నారు. ముఖ్య మంత్రి గారు పదేపదే స్వర్ణాంధ్ర, సంతోష, ఆరోగ్య, సంపద ఆంధ్ర అంటూ డైలాగులు చెబుతున్నారు. అవి దేవుడెరుగు. ముందు సొంత జిల్లాలో, సొంత నియోజకవర్గం కుప్పంలో ఏనుగుల బెడద నుండి ప్రజలను, పంట పొలాలను కాపాడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

అరటి రైతులను ఆదుకోవాలి

రాష్ట్రంలో 1,44,987ఎకరాలలో రైతులు అరటి పంట వేశారు. ముఖ్యంగా కడప, అనంతపురం, నంద్యాల, తూర్పుగోదావరి, కోనసీమ, పార్వతీపురం తదితర జిల్లాలలో అరటి పంట వేశారని తులసిరెడ్డి తెలిపారు. ఎకరాకు దాదాపు రు 2 లక్షలు పెట్టుబడి అవుతుందని ఎకరాకు 20 టన్నులు దిగుబడి వస్తుందన్నారు. టన్నుకు రు 10 వేలు ధర పలికితే అసలు వస్తుందన్నారు. కానీ సింగపూర్, మలేషియా, ఇండోనేషియా తదితర దేశాలకు ఎగుమతి నిలిచిపోయిన కారణంగా ధర అమాంతం పడిపోయింది. టన్నుకు రు5 వేలకు కూడా కొనడంలేదన్నారు. రైతులకు ఎకరాకు లక్షా రూపాయలు నష్టం వస్తోందని, ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గోకులం బిల్లులు చెల్లించాలి

రైతులు 10శాతం, ప్రభుత్వం 90శాతం భరించే విధంగా గోకులం,మినీ గోకులం షెడ్లు, రైతులు 30శాతం, ప్రభుత్వం 70 శాతం భరించే విధంగా గొర్రెల షెడ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. రైతులు అధిక వడ్డీకి అప్పు తెచ్చి నిర్మించుకు న్నారని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. కానీ 4నెలల నుంచీ ప్రభుత్వ సబ్సిడీ సొమ్ము లు విడుదల కాలేదు. వడ్డీలు పెరిగిపో తున్నాయి. రూ.150కోట్ల బకాయిలు వున్నాయని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలు 150 కోట్ల రూపాయలు విడుదల చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

న్యూస్ రీల్

షటిల్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేసవి సెలవుల నేపథ్యంలో వేంపల్లి పట్టణంలో ఆదివారం నాగశెట్టి సునీల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక పట్టణ సమీపంలోని వైయస్సార్ ఇండోర్ స్టేడియంలో ఈ షటిల్ టోర్నమెంట్ జరిగింది. తాలూకా స్థాయి నుంచి 20 జట్లు పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి ని పులివెందుల నాయక్ టీం, రెండో బహుమతి వేంపల్లి మనీ టీం, మూడో బహుమతి మారుతి టీం గెలుచుకున్నారు. గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతుల తో పాటు ప్రైజ్ మనీ ప్రధానం చేశారు.

క్రీడాకారుడు రెడ్డిరాం సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - వాల్మీకిపురం: పట్టణానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు నామాల రెడ్డిరాం(49) బాస్కెట్ బాల్ క్రీడలో అందించిన సేవలు చిర స్మరణీయమని బాస్కెట్బాల్ అసోసియేషన్ జి ల్లా అధ్యక్షుడు, సీఎస్ఆర్ సంస్థల అధినేత చింతల శ్రీధర్ రెడ్డి అన్నారు ఆదివారం ఉద యం రెడ్డిరాంకు గుండెపోటు రావడంతో ఆక స్మికంగా మృతి చెందాడు. సీఎస్ఆర్ బాస్కె ట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా రెడ్డిరాం బాస్కెట్బాల్ క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. వందలాది మం ది యువతను బాస్కెట్ బాల్ క్రీడలో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. స్థానిక సీఎస్ఆర్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ క్రీడాకారులు రెడ్డి రాం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంతో మంది క్రీడాకారులకు రెడ్డిరాం గురువుగా ఉంటూ బాస్కెట్ బాల్లో శిక్షణ ఇచ్చారని సీనియర్ క్రీడాకారులు గుర్తు చేసుకున్నారు. రెడ్డిరాం మృతి పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, యువత, క్రీడాకారులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మురుగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో గతంలో పంచాయతీ వారు డ్రైనేజిని నిర్మించి మురుగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. అయితే ఇదే ప్రాంతంలో రెండు దశాబ్దాల క్రితం ఆర్టీసీ అధికారులు దుఖాణాలను అద్దెకు ఇచ్చారు దుఖాణదారులు పంచాయతీ నిర్మించిన డ్రైనేజిని పూడ్చివేసి ఆక్రమణలకు పాల్పడి దుఖాణాలను ముందువైపుకు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో దశాబ్దాల కాలంగా డ్రైనేజి పూడిపోవడంతో ఈ ప్రాంతంలో వర్షపు నీరు, మురుగు నీరు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులు ఎదురౌతూ వచ్చాయి. తరచూ డ్రైనేజి సమస్యను పంచాయతీ ఈవో రవీంద్రనాథ్ దృష్టికి ప్రజలు తీసుకురావడంతో స్పందించిన ఈవో ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి ఆక్రమణలను తొలగించడంతో పాటు మరో వైపు నూతన డ్రైనేజి పనులు ప్రారంభమయ్యాయి. స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పాయచెరువు పోయే

- వరద నీటికి అడ్డుకట్ట
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని కాప్పల్లి పంచాయతీ పరిధిలో పాయ చెరువు విస్తరించి ఉంది నాటి పాలకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా సాగు తాగునీరు కోసం చెరువులు నిర్మించారు గడచిన ఏడాది అరా కోర వర్షాభావ పరిస్థితిలోనూ పశు పక్షాదులకు తాగునీరు అందిస్తోంది రైతులకు పంటలు పండించేందుకు సక్రమంగా వర్షాలు కురిస్తే రెండు పంటలు పండుతాయి అంతే కాకుండా భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ బోర్లు రీఛార్జ్ అవుతున్నాయి అలాంటి చెరువుకు అనుమతులు లేకుండా చెరువులో రోడ్డు వేసుకొని సమీప పొలానికి వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్నారు దీంతో చెరువుకు వచ్చే వరదనీరు నిలిచిపోయే ప్రమాదం లేకపోలేదు చిన్న చిన్న పైపులు వేసి వారికి అనుగుణంగా రోడ్డును తయారు చేసుకున్నారు దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం లేకపోలేదు ఇప్పటకైనా సంబంధిత అన్నమయ్య నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ సతీమణి నీలిమా 23వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం టోల్ గేట్ వద్ద చర్చి కాంపౌండ్ వాల్ దగ్గర పంతగాని నరసింహప్రసాద్ అనుచరులు బత్తల శివ, కస్తూరి దినేష్,చాపల సూర్యప్రకాష్ నాయుడు, బిసిఆర్ మస్తాన్, సుల్తాన్,హరి, రాయుడు తదితరులు సమన్వయంతో తమ సొంత డబ్బులతో పేదలకు అన్నదానం చేపట్టి మానవత్వాన్ని చాటుకున్నారు.

ప్రవేటు టీచర్ల మెడపై అడ్మిన్ల కత్తి.!

యాజమాన్యం ఒత్తిడితో వెట్టిచాకిరీ..

జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు వందకు పైగానే ఉన్నాయి. వీటిలో వందల సంఖ్యలో డిగ్రీ, బీఎడ్, డీఎడ్ చేసి ప్రభుత్వ ఉద్యోగాలు రాక గత్యంతరం లేక కుటుంబ పోషణకోసం ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు రెండునెలల ముందుగానే పాఠశాలకు పిలిపించి అడ్మిషన్ల టార్గెట్ విధించారు. వేసవిసెలవుల్లో కూడా అడ్మిషన్లు చేస్తేనే వచ్చే విద్యా సంవత్సరం పని చేస్తారని లేదంటే వేరే పని చూసుకోవచ్చని స్పష్టం చేయడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతున్నారు.తమ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను వేడుకుంటున్నారు. ఇప్పటికే సంవత్సరంలో పదినెలల జీతం మాత్రమే చెల్లిస్తున్న యాజమాన్యాలు పని మాత్రం 12 నెలలు చేయించుకుంటున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చాలీచాలని వేతనాలు..

ప్రైవేట్ పాఠశాలలో పని చేసే టీచర్లకి యాజమాన్యాలు ఇచ్చే వేతనం అరకొర మాత్రమే.ప్రాథమికస్థాయి విద్యాబోధనకు రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు వేతనాలు ఇస్తున్నారు. హైస్కూల్ అనుభవం ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వేతనాలు ఇస్తున్నారు. ప్రభుత్వం జీవో ప్రకారం విద్యార్థుల ఫీజు నుంచి వసూలు చేసిన వాటిలో 50 శాతం టీచర్ల వేతనాలకు ఇవ్వాలనే నిబంధన ఉంది.కానీ ఎక్కడా అమలు చేయడం లేదు. జీవో విడుదల చేసిన ఫలితం లేకుండా పోయింది. కష్టపడి పాఠాలు బోధించి విద్యార్థులకు ర్యాంకులు సాధించే పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెడుతున్న టీచర్లకు సరైన వేతనాలు ఇవ్వకుండా వారి కష్టాన్ని దోచుకొని యాజమాన్యాలు తమ జేబులు నింపుకుంటున్నాయనే అనే ఆరోపణలు ఉన్నాయి.

టార్గెట్ పూర్తి అయితేనే ఉద్యోగం..

ఇచ్చిన అడ్మిషన్ పూర్తి చేస్తేనే రెండు నెలల వేసవి సెలవుల్లో జీతం ఇస్తామని కొన్ని కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలు విధిస్తున్నాయి. ఒక ఉపాధ్యాయుడు పది నుంచి ఇరబ్బై మంది పిల్లలను ఖచ్చితంగా పాఠశాలలో చేర్చాలని నిబంధనలు విధించారు.

100మందికి పైగా పిల్లలకు సున్తీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మండల కేంద్రం లోని రాహిద్ మసీదులో ఆదివారం ఉదయం దాదాపు 100 మంది పైగా ముస్లిం పిల్లలకు జామీయత్ ఏ ఇత్తెహదుల్ హింద్ ఆధ్వర్యంలో సున్తీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ షేక్ ఖాదర్బాషా, లక్కిరెడ్డిపల్లి ఎస్సై రవీంద్రబాబు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి షఫీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సున్తీ చేసిన ముస్లిం పిల్లలకు రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎంబి షఫీ నాయక్ ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ధరణి కుమార్, ఇర్ఫాన్, బాబ్జి, ముఖరమ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను తుంగలో తొక్కేన అధికారులు

మా గ్రామంలో ఆంజనేయస్వామి గుడి కట్టకూడదని గ్రామ స్తులు వద్దంటున్న మా గ్రామస్తులు తరతరాల నుండి క్రైస్తవులుగా ఉన్నాము అంటున్న వినకుండా ఆంజనేయ స్వామి గుడిని కొంతమంది అగ్రకులాలకు చెందిన రాజకీయ నాయకులు దౌర్జన్యంగా కడుతున్నారు. మా గ్రామ పెద్ద మనుషులు తాసిల్దార్ వారికి జిల్లా కలెక్టర్ వారికి అర్జీ రూపంలో తెలిపి ఉన్నారు. అంతేకాకుండా మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ వారికి తెలిపి ఉన్నాము. ఎమ్మెల్యే వారు మరియు తాసిల్దారు వారు ఆయన వెంట వచ్చి స్థలాన్ని పరిశీలించి ఉన్నారు. ఇక్కడ స్థలము చాలదు అన్నారు. అయినా కూడా వినకుండా స్థానికంగా ఉన్న కొంతమంది రాజకీయ నాయకులు దౌర్జన్యంగా కడుతున్నారు. మేము వెళ్లి హైకోర్టును ఆశ్రయించి ఉన్నాం. హైకోర్టు వారు స్టేతస్కో ఆర్డర్ ఇచ్చి ఉన్నారు. ఒక నకలను జిల్లా కలెక్టర్ వారికి ఆర్ డి ఓ వారికి తాసిల్దారు వారికి మండల యుఆర్‌డి వారికి పుల్లూరు పంచాయతీ సెక్రెటరీ వారికి హైకోర్టు వారు పంపియున్నారు. అయినా అధికారులు వారు హైకోర్టు ఆర్డర్‌ను తుంగలో తొక్కి ఆర్డర్ ను పట్టించుకోకుండా మాకు పలకడం లేదు. రాజకీయ దురుద్దేశంతో అగ్రవర్ణాల వారి పెత్తనంతో ఆంజనేయస్వామి గుడిని కడుతున్నారు. మేము అధికారుల వద్దకు వెళ్లి గుడి పనిని ఆపమని అడిగిన ప్రయోజనం లేదు అని గ్రామస్తులు విలేకరులకు మొరపెట్టుకొనుచున్నారు. గ్రామంలో మతకలహాలతో సమస్యలు జరుగుతాయని గ్రామస్తులు ఆవేదనకు గురి చెందుతున్నారు. అధికారుల వారు తగు చర్యలు తీసుకుని ఆ గ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

పహల్గాం హతులకు మానవత నివాళులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెం దిన వారి ఆత్మలకు శాంతికలగాలని స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ ఆదివారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఘన నివాళులర్పించా రు. సభ్యులు రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. అనంతరం సంస్థ పక్షాన ము ద్రించిన డైరెక్టరీని ముఖ్యఅతిథిగా హాజరైన మల్లెల జిల్లాల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆవిష్కరించా రు. ఆయన మానవత స్వచ్ఛంద సంస్థ కార్యక్రమాలను గుర్తుకు తెచ్చి అభినందించా రు. కార్యక్రమంలో చైర్మన్ రఘురామిరెడ్డితో పాటు ప్రతినిధులు డా.రామాంజనేయరెడ్డి, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-వేంపల్లి: కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను బానిసలను చేసే నల్ల చట్టాలను చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఉద్యమించాలని, మే 1వ తేదీన జరగబోయే 139వ మేడే కార్యక్ర మంలో కార్మికులందరూ భాగస్వామిలై మ న ఐక్యతను పాలక పక్షాలకు తెలిసేలా కదలి రావాలని ఏపీ భవననిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బళ్లారపు రామాంజనేయులు పిలుపుని చ్చారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి కూటమి అయిన ఎన్ డి ఏ ప్రభు త్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు అనుకూలమైన నల్ల చట్టాలను రూపొందించి కార్పొరేట్ల కారా నాలలో కార్మికులను బానిసలుగా చేసే ప్రయత్నాలు సాగిస్తోందన్నారు. ఇప్పటికే అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి ప్రాణాలు అర్పించి సాధించుకున్న అనేక చట్టాలను నాలుగు చట్టాలుగా కుదించిన దని ఈ చట్టాల కారణంగా కార్మికుల పని గంటలు పెరిగి,వారు ఇంతవరకు సాధిం చుకున్న ఎనిమిది గంటల పని, కనీస వేతన చట్టాలు కోల్పోయే ప్రమాదం ఏర్ప డిందన్నారు. ఈ నిరంకుశ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యా య కార్మికుడు వ్యతిరేకించాలని మే 1వ తేదీన జరగబోవు మేడే కార్యక్రమంలో సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని మన ఐక్యతను ప్రభుత్వాలకు తెలిసేలా జయప్రదం చేయా లని కోరారు. సమావేశంలో చర్ల బాలాజీ, ఎస్ దసగిరి, బుజ్జి బాబు, పెయింటర్ బా బు, కిట్టయ్య, ఆదినారాయణ, బాబా, మా ధవరెడ్డి, రవి. రామయ్యలు పాల్గొన్నారు.

పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

- ఉగ్ర మూకల దుశ్చర్యను ఖండించిన క్రైస్తవ సోదరులు

విశాలాంధ్ర-సుండుపల్లె: పహల్గాంలో చోటు చేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయ మైన చర్య అని మండలంలోని బెతనియ ప్రార్థ నా మందిరం క్రైస్తవ సోదరులు పాస్టర్ తిమో తి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు ప్రాంతాల నుంచి కాశ్మీర్ వెళ్లిన 28 మం ది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యఅని,ఈ దు శ్చర్యపై దేశమంతా ఒక్కటై దిగ్భ్రాంతి, విచా రం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడి కిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించా లన్నారు. ఈ దచర్యను పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా గళం విప్పాలన్నారు.

శరవేగంగా ఆలయ ముఖద్వారం పనులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం మై సూరువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని మామిడికాయల యార్డు సమీపంలో 716నెంబరు గల కడప రేణిగుంట జాతీ య రహదారి పక్కన ఉన్న శ్రీశ్రీశ్రీ వేణుగో పాల్ స్వామి ఆలయం ముఖద్వారం పను లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు మాజీ ఎంపిటిసి శ్రీవేణుగోపాల్ స్వా మి ఆలయ ధర్మకర్త బత్తిన ఆనంద్ యాద వ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ముఖద్వారం పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఎస్ కొత్తపల్లి వాస్తవ్యులు స్వర్గీ యులు బత్తిన యల్లయ్య, సతీమణి చంగమ్మ జ్ఞాపకార్థంగా తనయులు బత్తిన ఆనంద్ యాదవ్ తన సొంత డబ్బులతో ఆలయ ముఖద్వారం నిర్మాణ పనులు చేపట్టారు. త్వరలో ముఖద్వారం పనులు పూర్తి చేసి భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ వేణు గోపాల్ స్వామి ఆలయానికి అప్పజెప్పుతా మని ఆనంద్ యాదవ్ పాత్రికేయులకు తెలి పారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు తుమ్ము ల రాధాకృష్ణ, మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమరాల రాజశే ఖర్ తదితరులు ఆలయ ముఖద్వారం పనులను పర్యవేక్షించారు.

ఘనంగా అభిషేక్‌రెడ్డి జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప ట్టణంలో వైసిపి వైద్యుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వర్గీయ వైఎస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేక్‌రెడ్డి అకాల మరణం వైసిపికి తీరని లోటు అని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని వారు ప్రార్థించారు. కార్యక్రమంలో వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మదన్‌మోహ న్‌రెడ్డి, మున్సిపల్ వైర్మన్ వరప్రసాద్, మా ర్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ పార్నపల్లి కిషోర్, లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న ,శ్యామల, కాంతమ్మ, కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి, రాష్ట్ర సంయు క్త కార్యదర్శి చంద్రమౌళి, వాల్మీకి సంఘం నాయకులు నారాయణస్వామి, వైసిపి నాయకులు కోళ్ల భాస్కర్, నూరుల్లా, బ్యాట రీ ప్రసాద్, పద్మనాభరెడ్డి, కనక, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లిలో..

వైసిపి లింగాల మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి జయంతి వేడుకలు వేంపల్లెలో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ కాలనీలోని అమ్మ అనాథ శరణాల యంలో వృద్ధులకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి దుప్పట్లు పంపిణీ చేశారు.అనారోగ్యం కారణంగా ఇటీవల కాలంలో మృతి చెందిన వైఎస్ అభిషేక్ రెడ్డిని స్మరించుకుంటూ ఆయన జ్ఞాపకార్థం వైసిపి నాయకులు ఆయన అభి మానులు అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి,, వైసిపి నాయకులు హేమాద్రి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమవాసులకు అన్నదానం

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని ఇప్పట్ల సమీపంలో గల లీలావతి చారిటబుల్ ట్రస్టు ఆశ్రమంలో ఆదివారం స్వర్గీయ వైఎస్ అభిషేక్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమవాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే వివిధ గ్రామాల నుంచి వచ్చేసిన సుమారు 20 మంది వృద్ధులు, వికలాంగులకు నిత్యావసర రాలను అందజేశారు. కార్యక్రమంలో అభిషేక్ రెడ్డి సతీమణి సౌఖ్య, కుమార్తెలు అక్షయ, ఆకర్ష రెడ్డి, సోదరుడు అభినవరెడ్డి, వైసిపి సీనియర్ నేత సౌరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బాబు రెడ్డి, కడప పార్లమెంటరీ కన్వీనర్ జగన్మో హన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసిపి నాయకులు విద్యాసందరెడ్డి నాగేంద్రనాథ్ రెడ్డి, అంకాల్‌రెడ్డి, వైసిపి ఎస్సి సెల్ కన్వీనర్ రవి, కృష్ణారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో..

మండలంలోని ఇప్పట్ల సమీపంలో గల లీలావతి చారిటబుల్ ట్రస్టు ఆశ్రమంలో ఆదివారం వైసిపి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్వర్గీయ అభిషేక్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైసిపి యువనేత వైఎస్ అభినవ్‌రెడ్డి, పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్పలు మాట్లాడుతూ అభిషేక్‌రెడ్డి అకా ల మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. ఆయన మన మధ్య లేకున్నా ఎంతో మందికి వైద్య సేవలు అందించిన అభిషే క్‌రెడ్డి ప్రజల హృదయాలల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు కార్యక్రమంలో వైసిపి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వీరారెడ్డి, నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, మాజీ కౌన్సిలర్ నూరుల్లా, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, కో ఆప్షన్ మెంబర్ షమీముల్లా, వైసిపి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కార్తీక్, వైసీపీ నాయకులు ఈశ్వరయ్య, చలపతి, రఫీ, హర్షద్, చంద్ర, బాషా, ఫకురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుస్తుల వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండల పరిధిలో సుమారు వంద మంది దివ్యాంగులకు దుస్తులను వితరణ అందజేశారు. వైఎస్ అభిషేక్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని లింగాల రామలింగారెడ్డి అలియాస్ వెల్లుల రాము ఆయన సతీమణి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి ఆధ్వర్యంలో సమకూర్చిన ఈ దుస్తులను అభిషేక్‌రెడ్డి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. అనంతరం వేల్పుల చర్చిలో అభిషేక్‌రెడ్డి సతీమణి సౌఖ్య, కుమార్తెలు ఆకర్ష, అక్షర, సోదరుడు అభినవ్‌రెడ్డి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, వైసిపి దివ్యాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చాగలేటి భాస్కర్, ఎంపీటీసీ బాబ్ జాన్, నాయకులు ధనుంజయ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

22పరుగుల తేడాతో టైగర్స్ జట్టు విజయం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: స్థానిక జీవీఎస్‌సీ ఎస్ క్రీడామైదానంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్, ఏసీఏ ఆధ్వర్యంలో ఆదివారం సీడీసీఏ సీనియర్స్ 20-20లీగ్ క్రికెట్ మ్యాచ్ పోటీలను నిర్వహించారు. ఈ ముగింపు కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా వాల్మీకిపురం సీఐ ప్రసాద్ బాబు, ఎస్ఐ బ్రాంచి సీఐ రాజా రాం, భాజపా నాయకుడు విష్ణు చైతన్యలు హాజరయ్యారు. ఈ మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దీపన్ సాయి నిలవడంతో స్థానిక సీఐ దీపన్సాయికి మ్యాన్ఆఫ్ మ్యాచ్ అవార్డును అందజేశారు. అంతకు మునుపు జీవీఎస్సీఎస్ క్రీడా మైదానంలో 20-20 మ్యాచ్లో సీడీసీఏ టైగర్స్ జట్టు, సీడీసీఏ బైసన్స్ క్రికెట్ జట్లు టాస్లో పాల్గొన్నాయి. టాస్ గెలిచిన టైగర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 124పరుగులు చేసి ఆలౌట్ అయిం ది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన బైసన్స్ జట్టు 17.2 ఓవర్లలో 102 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది 22 పరుగుల తేడాతో టైగర్స్ జట్టు విజయాన్ని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోచ్ సునీల్ కుమార్, వీసీసీ సభ్యులు భరత్, ఉదయ్, షాహెద్, రామకృష్ణ, ఆర్ఎం. ముజీర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్, వైయస్సార్ జిల్లా విభాగం వారి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గంలో పోరుమామిళ్ల, బద్వేలు వేదికలుగా ఆత్మీయ సమావేశములు నిర్వహించబడినవి. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు యొక్క ప్రధాన సమస్యలు అయినటువంటి ప్రమోషనల్ ఛానల్, వివిధ ఇంజనీరింగ్ విభాగములలో విలీనం క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఎదుర్కొన్న వివిధ సమస్యల గురించి విపులముగా చర్చించడం జరిగినది. ఈ సమస్యల పరిష్కారమునకు క్షేత్రస్థాయి నుంచి ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ముందుకు వచ్చి ఐకమత్యముగా వారి యొక్క సహాయ సహకారములు అందించవలసినదిగా సంఘం నుంచి పిలుపును ఇవ్వడం జరిగినది. దీనికి వారి నుంచి మంచి స్పందన వచ్చినది. భవిష్యత్తు కాలంలో సంఘం పేరు మీద ఒక వెబ్సైట్‌ని కూడా ప్రారంభించి తద్వారా ఫిర్యాదుల సేకరణ మరియు వివిధ ఉపయోగకరమైన కార్యకలాపములు జరుపబడునని సంఘ పెద్దలు హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీకర రావు, జిల్లా ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్,జిల్లా వైస్ ప్రెసిడెంట్లు సుబ్బారెడ్డి, ఖలీల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ రైతులను కాటేస్తున్న సోలార్ పవర్

విశాలాంధ్ర-ఖాజీపేట: విద్యుత్ లేని ఆధునిక సమాజాన్ని ఊహించలేము. నిత్య జీవితంలో విద్యుత్ వాడకం పెరుగుతున్నది. దానికి తగ్గట్టుగా ఉత్పత్తి పెరగాలి. శాస్త్ర విజ్ఞాన పరిశోధనల ఫలితంగా గాలి, సూర్యరశ్మి, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 72 శాతం బొగ్గుతో తయారయ్యేది. ఇది చాలా ఖర్చుతో కూడుకోవడమే కాక, పర్యావరణాన్ని కూడా దెబ్బతీస్తుంది. అందుకే గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అందుకు ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఈ గ్రీన్ ఎనర్జీ పేరుతో వ్యవసాయాన్ని బలి పెట్టడాన్ని ప్రశ్నించాలి. గ్రామీణ వ్యవస్థను తీవ్రంగా ఛిద్రం చేసే ఈ సోలార్ ఉత్పత్తి రాష్ట్రాభివృద్ధికా? కార్పొరేట్ల కోసమా? తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అయ్యే గాలి, సూర్యరశ్మి విద్యుత్‌ను ప్రభుత్వం ఉత్పత్తి చేయకుండా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దేశంలోని అతి పెద్ద కార్పొరేట్ కంపెనీలు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోకి వచ్చి, కేంద్ర ప్రభుత్వ అండదండలతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి తమకు అనుకూలమైన విధానాలను తెచ్చుకున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకుగాను ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మార్చుకున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చాటున లక్షల ఎకరాల భూములను ఈ కంపెనీలు కొనడం లేదా లీజు పద్ధతుల్లో స్వాధీనం చేసుకోవడం ఈ ఆరోపణలకు ఊతమిస్తున్నాయి. వ్యవసాయాన్ని ముంచేందుకు ఈ సోలార్ కంపెనీలు సిద్ధమవుతున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

కరువు జిల్లాల్లోనే సోలార్ ప్రాజెక్టులు ఎందుకు?

ప్రజల జీవితాలను ఛిద్రం చేసే కరువును కూడా 'కొందరు' ప్రేమిస్తారని చాలా సంవత్సరాల క్రితం పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. కరువును అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడే అధికారులు, పేదలకు ఇచ్చే బియ్యం అమ్ముకుని కార్లు, బంగ్లాలు కొనే రాజకీయ నాయకులు, కరువు పనుల పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకుని కొల్లగొట్టే కాంట్రాక్టర్లు కరువును ప్రేమిస్తారని ఆయన పరిశోధనాత్మకంగా విశ్లేషించారు. ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు కరువును ప్రేమిస్తున్నాయి. కరువు నుండి ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నాయి. భూముల నుండి రైతులను ఖాళీ చేయిస్తున్నాయి. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సగటు వర్షపాతం తక్కువగా వుంటుంది. అందువల్ల వేడి ఎక్కువగా వుంటుంది. సంవత్సరంలో సుమారు 324 రోజులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఈ ప్రాంతంలో వుంది. ఇక్కడి పగటి వేడి, రాత్రి, పగలు వీచే గాలులు విండ్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అత్యంత అనుకూలంగా వున్నాయి. అందువల్ల సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి గత పది సంవత్సరాల్లో ఈ జిల్లాల్లో భారీగా పెరిగింది. అనంతపురం జిల్లాలో 2022-23 నాటికి డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిధిలో 3,755.26 మెగావాట్ల సోలార్ విద్యుత్, 3,693.55 మెగావాట్ల గాలిమరల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్‌లో 89 శాతం అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే తయారవుతుంది. అనంతపురం జిల్లాలో 43 శాతం, కర్నూలు 28, కడప 18 శాతం సోలార్ ఉత్పత్తి అవుతుంది. నీటి పంపింగ్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఐదు హైడ్రో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను కూడా ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు జరిపిన అన్ని మంత్రివర్గ సమావే శాలు ఈ ప్రాంత భూములను సోలార్, విండ్ మిల్ కంపెనీలకు కేటాయించా యంటే కరువును వారు ఎంతగా ప్రేమిస్తున్నారో తెలుస్తుంది.

మరో 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక

ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్, గాలిమరల విద్యుత్ ప్రాజెక్టులు కాకుండా అదనంగా మరో 38 గిగావాట్ల విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఒక గిగావాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే 5 వేల ఎకరాలు కావాలి. అంటే 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 1,90,000 ఎకరాలు భూమి కావాలి. ఇందుకోసం కర్నూలు జిల్లాలో 31,450 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 29,983, కర్నూలు జిల్లాలో 29,549, ప్రకాశం జిల్లాలో 9,630 ఎకరాలు మొత్తం 1,00,612 ఎకరాల సర్వే పూర్తి చేశారు. ఇందులో అదానీ కంపెనీకి 75,000 ఎకరాలు, అంబానీ కంపెనీకి 46,555 ఎకరాల భూమిని ఇవ్వనున్నారు. ఇది కాకుండా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో 10 వేలు, కళ్యాణదుర్గంలో 15 వేలు, పుట్టపర్తిలో 15 వేలు, రాప్తాడులో ఐదు వేల ఎకరాలు సేకరించనున్నారు. ఈ రకంగా భూములు సేకరించడాన్ని ప్రతిపక్షంలో వున్నప్పుడు విమర్శించిన తెలుగుదేశం ప్రస్తుతం అదే ఒప్పందాలను కొనసాగిస్తూ భూ సేకరణకు సిద్ధపడింది.

లీజు పేరుతో భూముల సేకరణ

సోలార్ కంపెనీలు ప్రారంభ రోజుల్లో భూములను కొనుగోలు చేసి విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేవారు. భూముల ధరలు పెరగడంతో పాటు కంపెనీలు కావాలనుకున్నంత భూమి ఒకే చోట సమీకరించుకోవడం కంపెనీలకు కష్టమైంది. దీంతో లీజు ఒప్పందాలు అని కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి కొత్త అవతారం ఎత్తాయి. రెవిన్యూ శాఖ మరియు ఎన్ఆర్ఇడిసిఎపి (న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా ప్రభుత్వం ఈ కంపెనీలకు సంపూర్ణంగా తోడ్పడుతున్నది. పంటలు పండకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఇప్పటికే కరువు జిల్లాల రైతులు వ్యవసాయం మీద విశ్వాసాన్ని కోల్పోయారు. నిరాశ, నిస్పృహలతో ఈ సోలార్ కంపెనీలకు లీజుకు ఇవ్వడానికి పోటీలు పడుతున్నారు. రైతులకు సాగునీరు ఇచ్చే అవసరం, పంట నష్టపరిహారాలు ఇవ్వాల్సిన అవసరం, గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోతుంది. అందుకే పాలకులు వ్యవసాయ వినాశకరమైన ఈ విధానాన్ని పెంచిపోషిస్తున్నారు.

లీజుల పేరుతో దందా

ఎకరాకు రూ.30 వేలు లీజు, 30 సంవత్సరాల వరకు అని కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. అధికార పార్టీల ఎం.ఎల్.ఏ లు, ఎంపీలు, స్థానిక పలుకుబడి కలిగిన నాయకులు రైతులను మభ్యపెడుతూ భూములు లీజుకు ఇచ్చేటట్లు ఒప్పిస్తున్నారు. రైతుల్లో వున్న సందేహాలు తీర్చకుండానే పెద్ద రైతులు భూములు ఇచ్చారని చెబుతూ మానసిక ఒత్తిళ్ళను పెంచి ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ లీజు ఒప్పంద పత్రాలు ఇంగ్లీషులో వుండడమే కాక, కనీసం 20-30 పేజీలు వుంటున్నాయి. ఇందులో వారు ఏం రాసుకున్నారో రైతులకు తెలిసే అవకాశం తక్కువ. కంపెనీలు రైతులతో చేసుకుంటున్న ఈ ఒప్పందాల్లో ప్రభుత్వ బాధ్యత ఏమిటో స్పష్టంగా లేకపోవడం అనేక సందేహాలను కలిగిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచుతామని కంపెనీలు అంటున్నాయి. ఒకవేళ లీజు మొత్తం సకాలంలో ఇవ్వకపోయినా, పెంచకపోయినా కోర్టుకు వెళ్లవచ్చు అని ఈ పత్రాల్లో రాశారు. కంపెనీ కేంద్ర కార్యాలయం ఎక్కడ వుంటే ఆ ప్రాంత కోర్టులో కేసు వేసుకోవాలని ఇందులో వుంది. లీజు ఒప్పందం చేసుకున్న 'అక్మే (ఎ.సి.ఎం.ఇ) ఉర్జా ఒన్' అనే కంపెనీ కేంద్ర కార్యాలయం హర్యానాలోని గుర్గావ్‌లో వుంది. ఈ కంపెనీపై వివాదం వస్తే సాధారణ రైతు అక్కడికి వెళ్లి కేసు వేయాల్సి వుంటుంది. ఇది ఆచరణ సాధ్యమేనా? లీజుకు ఇచ్చిన రైతు ఆ భూమిని అమ్మినా లేదా వాటాలుగా పంచుకున్నా కొన్నవారు లేదా వాటాదారులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు. కొత్త భూయజమాని కూడా పాత ఒప్పందానికే కట్టుబడి వుండాలి. వందల మంది రైతుల నుండి తీసుకున్న వేల ఎకరాల భూమిని కంపెనీలు పూర్తిగా చదును చేస్తాయి. హద్దులు చెదిరిపోతాయి. 30 సంవత్సరాల తర్వాత ఎవరి భూమి ఎక్కడుందో గుర్తు పట్టడం అసాధ్యమవుతుంది. 30 సంవత్స రాలు భూమికి దూరమైన వ్యవసాయదారులు తిరిగి వ్యవసాయం చేయడం సాధ్యం కాదు. కావున తమ భూములను కంపెనీలకు అమ్మడం అనివార్యంగా మారుతుంది. ఈ రకంగా వెనుకబడిన జిల్లాల్లోని లక్షల ఎకరాల భూమి ఇలా కొన్ని కంపెనీల చేతుల్లోకి వెళ్ళి లక్షలాది రైతులు నిరాశ్రయులుగా మారతారు. గ్రామీణ వ్యవస్థ ధ్వంసం అవుతుంది.

సాగునీటి వనరులను కొల్లగొడుతున్న హైడ్రో గ్రీన్ ఎనర్జీ

పైనుండి నీటిని యంత్రాల మీదకు వేగంగా పడేటట్టు చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం పాత పద్ధతి. కొత్త సాంకేతికతను ఉపయోగించి కింద నుండి పైకి నీటిని కొట్టేలా వేగంతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ఈ హైడ్రో విద్యుత్ ఉత్పత్తి పద్ధతి. దీని కోసం నీరు కావాలి. కరువు జిల్లాల్లో నీటి వనరులే తక్కువ. ఉన్న కొద్దిపాటి నీటి వనరుల నుండి హైడ్రో విద్యుత్ కంపెనీలకు నీటిని కేటాయిస్తున్నారు. తీవ్ర కరువు వున్న శ్రీసత్యసాయి జిల్లాలో చిత్రావతి నది నుండి అదానీ హైడ్రో కంపెనీకి ఒక టి.ఎం.సి నీటిని కేటాయించారు. అంటే రైతుల భూములను, గ్రామ చెరువులను ఎండబెట్టి అయినా ఈ కంపెనీకి నీరు ఇస్తారు.

సోలార్ కంపెనీల వల్ల కరువు జిల్లాలకు ప్రయోజనం ఏమిటి ?

కరువు జిల్లాల్లో ఉత్పత్తి అవుతున్న సోలార్, గాలి, హైడ్రో విద్యుత్ ఉత్పత్తి వల్ల ఈ ప్రాంత విద్యుత్ చార్జీలు తగ్గవు. వేల ఎకరాల భూములు కోల్పోయిన గ్రామీణ యువతకు ఈ ప్రాజెక్టులలో ఉద్యోగాలు వచ్చే అవకాశాలు లేవు. కంపెనీలు పొందుతున్న లాభాలు ఇక్కడ ఖర్చు కావు. కానీ వీరి లాభాలన్నీ ఈ జిల్లా అభివృద్ధిలో చూపించి తలసరి ఆదాయం పెరిగిందని పొంతన లేని లెక్కలు చెబుతున్నారు. రైతుల చేతుల్లో వుండాల్సిన భూమి ఇలా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్ళే వినాశకర సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల వల్ల కరువు ప్రాంతాలు ఎలా అభివృద్ధి అవుతాయో పాలకులను ప్రశ్నించాలి.

సోలార్, విండ్ ప్లాంట్లను ప్రభుత్వమే నిర్మించాలి

ప్రయివేటు రంగంలో కాకుండా ప్రభుత్వం రంగంలో సోలార్ విండ్ ప్రాజక్టులను నిర్మిస్తే, గ్రామాలకు విద్యుత్ వస్తుంది,రాబడి పెరుగుతుందని ఎపి వెనకబడిన తరగతుల వేదిక అధ్యక్షుడు కెవి రమణ అన్నారు. " సోలార్ ప్రాజక్టుల పేరుతో కార్పొరేట్లను దించితే రైతుల భూములు కోల్పోయి గ్రామాలు వదిలి పట్టణాలకు వలసలు పోవాల్సిన పరిస్థితి వస్తుంది. శాశ్వతంగా రైతులు భూములకు దూరమైపోతారు. వారి భూములలో ఏర్పాటు చేసుకున్న విండ్ ,సోలార్ యూనిట్ల కార్పొరేటర్లు కోట్లకు పడగలెత్తుతారు. భవిష్యత్తులో రాయలసీమ సంపద అంటే ఇసుక, గాలి, ఎండ, గనులు మాత్రమేనని ప్రభుత్వం ఎంత తొందరగా గుర్తిస్తే అంత మంచిది.

రాజంపేటలో.. కాసుల వర్షం కురిపిస్తున్న.. బెల్ట్ దందా.!

ఒక్కొక్క క్వార్టర్ బాటిలు డిమాండ్ను బట్టి రూ.20 నుంచి 40 రూపాయలు అదనంగా వసూలు చేయడంతో మందు బాబుల జేబులకు చిల్లు పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నిర్వాహకులు వేలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటువంటి నేపథ్యంలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఈ దందా విచ్చలవిడిగా సాగుతోందని ప్రజల ఆరోపిస్తున్నారు. బెల్టు షాపుల నిర్వహణకు రాజకీయ అండదండలు కూడా పుష్కలంగా ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

కాసుల కురిపిస్తున్న బెల్ట్ షాపులు..

ఎక్సైజ్ సిబ్బందికి బెల్టుషాపుల ద్వారా కాసుల వర్షం కురుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క బెల్టు షాపులను లేకుండా నిర్మూలిస్తామని పదే పదే ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికి ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. ప్రతి గ్రామంలో మంచినీరు లేని గ్రామాలైన ఉంటాయామో కానీ బెల్టు షాపులు లేని గ్రామం అంటూ ఒకటి కూడా ఉండని పరిస్థితి నెలకొంది. ఎక్కడ చూసిన మద్యం బాటిళ్లు గళగళలు విన్పిస్తూనే ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా బెల్టుషాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ శాఖ అధికారులు ఆర్భాటపు ప్రచారాలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఒక వేళ బెల్టు షాపుల నిర్వహకులపై దాడి చేసి వారిని పట్టుకుంటే వారిని తమ పార్టీకి చెందిన వారని వెంటనే విడుదల చేయాలని ఆయా రాజకీయ పక్షాల కు చెందిన నేతలు ఫోన్లు ద్వారా చెప్పడం సర్వసాధారణం అవుతుంది. దీంతో కూడా ఎక్సైజ్ శాఖ మనకేం దుకులే దాడులు మొక్కుబడిగా చేద్దాములే అన్న మీమాంసలు ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కొక్క క్వార్టర్ బాటిల్‌కు రూ.20 నుండి రూ.40 వరకు వసూలు చేస్తున్నారు. రాజంపేటలో కూతవేటు దూరంలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం ఉన్నప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానీ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకుండా తమ వ్యాపారాన్ని సాగించుకుంటూ లక్షలాది రూపాయల అక్రమ మార్గాన సంపాదించుకుంటూ ఎక్సైజ్ శాఖకు సవాళ్లు విసిరే పరిస్థితి నెలకొందనీ చెబుతున్నారు. గ్రామాలే కాకుండా పట్టణాల్లోను ఈ దందా సాగుతున్నట్లు సమాచారం. ప్రతి బంకి బొంకులోను మంచినీళ్లు బాటిల్లు దొరికినట్లు మందుబాటిళ్లు దొరుకుతున్నాయి. దీంతో మందుబాబులు విచ్చలవిడిగా రోడ్లపై అడ్డంగా పండుకొని వాహనదారులను, ప్రజలను ఇబ్బంది పెడుతున్నట్లు పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వసూళ్లు చేస్తున్న అక్రమ సొమ్ము ఎక్కడికి వెళుతోంది..

రాజంపేటలో ఉన్నటువంటి మద్యం షాపుల నుండి ప్రతినెల రూ 15 వేలు నుండి 17 వేలు వరకు వసూలు చేస్తున్నట్లు బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. షాపుల నుండి వసూలు చేస్తున్నటువంటి అక్రమ సొమ్ము ఏ శాఖలకు వెళుతుందని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో అధికారులు కూడా మద్యం షాపులపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. దీంతో మద్యం షాపుల యజమానులు తెల్లవారుజామున నుండి మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని ప్రజలు బహిరంగంగా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకొని మద్యం షాపులో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి:వికాస్ రెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని కటికంవారిపల్లి గ్రామ వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి కృష్ణయ్య ఆహ్వానం మేరకు కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి తన అనుచర సైనికులతో కలసి ఆదివారం కటికంవారిపల్లికి వెళ్లి ప్రజలందరికీ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని సాయి వికాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వికాస్ వెంట సింగమాల మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు,గునిపాటి చెన్నరాయుడు,గంగరాజు వెంకటేశ్వరరాజు, అదపాల బాలాజీ,సాలవ రమణరాజు తదితరులు భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి భక్తిని చాటుకున్నారు.

పరీక్షా కేంద్రాలకు 30నిమిషాలు ముందు చేరుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈ నెల 30వ తేదిన గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశముల కొరకు నిర్వహించే పాలిసెట్ పరీక్షకు 30 నిమిషాలు ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జింకా అశోక్ బాబు ఒక ప్రకటనలో కోరారు. ఈ పరీక్షకు ప్రొద్దుటూరు పట్టణం నందు చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటి), శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల, కాశిశెట్టి సుబ్బారావు డిగ్రీ కళాశాల సెంటర్లలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు అయిన ఆధార్ కార్డు, రెండు ఫోటోలు, ఒక బాల్ పెన్, బ్లూ లేదా బ్లాక్ కలర్, హెచ్బి పెన్సిల్స్, ఎరేజర్స్, షార్ప్నర్లతో పరీక్షకు హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ క్యాలిక్యులేటర్, మొబైల్స్ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవని పేర్కొన్నారు.

దళిత మిత్ర సంగం కమిటీ రద్దు

విశాలాంధ్ర-సంబేపల్లె: ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కైపు రామాంజనేయులు ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా దళిత మిత్ర సంఘం కమిటీ రద్దు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పెదబల్లి నాగభూషణం ఆదివారం తెలిపారు. దళిత మిత్ర సంఘం పేరుతో ఎవరైనా సంఘంలో ఉన్నామని గాని, సంఘం పేరు చెప్పి గాని అధికారుల దగ్గరికి, ఇంకెవరి దగ్గరకైనా వెళ్లి సంఘం పేరు చెబితే క్రమశిక్షణ చర్యలు చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. త్వరలో జిల్లా కమిటీని ప్రకటించేంతవరకు ఎవరు కూడా సంఘం పేరు చెప్పకూడదని తెలియజేశారు.

ఎమ్మెల్యే వరదకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ హిదాయతుల్లా, ఇన్స్పెక్టర్ గౌస్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదను బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

వైయస్ అభిషేక్ రెడ్డి లేని లోటు తీర్చలేనిది

విశాలాంధ్ర - పులివెందుల:: వైయస్ అభిషేక రెడ్డి మధుర స్మృతులు తలుచుకుంటూ ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆయన జయంతి వేడుకలు రోజ్లో తుమ్మలపల్లి గ్రామంలో జరిగాయి.ఆదివారం రోజ్లో తుమ్మలపల్లి లో చర్చి దగ్గర ఎస్సీ కాలనీలో 200 మందికి దుప్పట్లు చీరలు గజ్జల మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పంచిపెట్టారు. వైయస్ అభిషేక్ రెడ్డి జన్మదిన కార్యక్రమానికి పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ సౌమ్యుడు, మృదుస్వభావి, అందరివాడు, సేవాతత్పరుడు, ప్రముఖ యువవైద్యుడు, వైయవైయ.కుటుంబంలో ఆణిముత్యం డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి మనసుండి దూరమై తిరిగిరాని లోకాలకు వెళ్లారని బాధా హృదయంతో తో చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్జల అనూష మహేశ్వర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, అలాగే ప్రజలు కూడా పాల్గొన్నారు.

మంచి ప్రవర్తనతో మెలిగి ఉన్నత రంగాలలో స్థిరపడాలి

కందుల చంద్రబాబుల రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో డిగ్రీ ఉత్తీర్ణులై పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయాలనే ఆశావహులకు శనివారం కెజీపిజీసెట్- 2కె25 నిర్వహించారు. ఉమ్మడి కడప చిత్తూరు జిల్లాల విద్యార్థిని, విద్యార్థులు హాజరు అయ్యారని కే.ఎస్.ఆర్.ఎం కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమణి తెలిపారు. ఈ కెజీపిజీసెట్-2కె25 ను ఏపీ ప్రభుత్వం నిర్వహించే ఐసెట్ తరహాలో ఉన్నత ప్రమాణాలతో నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ పరీక్షలో టాప్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత అడ్మిషన్ కల్పిస్తామన్నారు.ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థులకు రాబోయే ఐ సెట్-2025 పరీక్ష పట్ల మంచి అవగాహనతో పాటు, అనుభవం కలుగుతుందని కెజీపిజీ సెట్ 2కె25 నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెజీపిజీసెట్ 2కె25 నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల విశేష స్పందన సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపక సిబ్బంది వారి మార్గదర్శకాలను, సలహాలను తీసుకుని ఉన్నత రంగాలలో స్థిరపడాలని, క్రమ శిక్షణ, కృషి పట్టుదలతో ఉంటే ఏదైన సాధించవచ్చునని, పటిష్ట ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ ట్రెజరీ కందుల రాజేశ్వరీ, కే.ఎస్.ఆర్.ఎం మేనేజ్ మెంట్ స్టడీస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి నాగమణి, కె ఎల్ ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రత్నమ్మ, కె యస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్ , సీనియర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆర్. నాగరాజు, కార్య నిర్వాహక సిబ్బంది, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం కాదు.

పీఏ చేస్తున్న అక్రమాలపై కేసు పెట్టండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం కాదని మీ పిఏ చేస్తున్న అక్రమాలపై కేసు పెట్టండి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి త్యాగరాజు, ఐటీ వింగ్ నగర అధ్యక్షుడు నందలూరు ఫయాజ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు బాబు, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పీఏ వాహిద్ తీరును ఎండగట్టారు.ఆదివారం మాజీ ఉపముఖ్యమంత్రి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడపలో ఏ పోలీస్ స్టేషన్ కి వెళ్ళినా వాహిద్ ఆగడాలు మితిమీరాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం కాదు మీ పీఏ చేస్తున్న అక్రమాలపై కేసు పెట్టించాలనీ డిమాండ్ చేశారు. మొదటి భార్య ఉన్నా కూడా మాయ మాటలతో రెండవ పెళ్ళి చేసుకున్నాడన్నారు. పెళ్లి తర్వాత వేదింపులకు పాల్పడుతూ టార్చర్ చేశాడని తెలిపారు. న్యాయం చేయాలని కోరితే బాధిత మహిళ, సోదరుడు పై దాడి చేయడం దుర్మార్గమైన పని అని అన్నారు. ఎమ్మెల్యే ఇంటి వద్దకు అర్థరాత్రి వెళ్ళినా స్పందించలేదన్నారు. ఉద్యోగాలు,ఇంటి స్థలాలు,ఇలా ఎమ్మెల్యే నివాసానికి వచ్చే మహిళలను పీఏ వాహిద్ ట్రాప్ చేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి కేవలం వైసీపీ నాయకులను లక్ష్యం వేసుకుని దాడులు, కేసులు పెట్టడం కాదు.. అసెంబ్లీలో మహిళలకు న్యాయం చేస్తామని ప్రసంగాలు ఇవ్వడం కాదు..మీ పీఏ వాహిద్ మహిళకు చేసిన అన్యాయం పై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఆయేషా కు న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు తౌహీద్ ఖాన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా 16, మందికి గాయాలు

ముగ్గురు పరిస్థితి విషమం

క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠం మండలం రాజుపేట వద్ద ఆటో బోల్తా పడడం జరిగిందిజరిగింది దీనిలో 16 మంది గాయాలు క్షతగాత్రులను బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు ఇందులో ముగ్గురికి పరిస్థితి విషమంగా వారి పేర్లు కే సుభద్రమ్మ చెన్నంపల్లి మెట్ట సరోజమ్మ నంది పల్లె యం ఇంద్రమ్మ నంది పల్లె మిగతా వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఆటో పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మలుపులు వద్ద ప్రమాదం జరిగింది పనికి వెళ్లిన లక్ష్మీదేవి తెలిపారు, స్థానికుల వివరాల మేరకు ఆటో బోల్తాపడడంతో గమనించిన స్థానికులు 108 ద్వారా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సమాచారాన్నిమఠం పోలీసులకు అందించడంతో వారి సిబ్బంది అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు.

యాకుబ్ సబ్ మస్జిద్, ఖబరస్థాన్

సుందరంగా తీర్చిదిద్దుతాం

మొదటి కార్యవర్గ సమావేశంలో యాకూబ్ సబ్ మస్జిద్ నూతన కమిటీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏపీ వక్ఫ్ బోర్డ్ తరపున కడప నగరంలోని యాకూబ్ సబ్ మస్జిద్ కు నూతన కమిటీ ఏర్పాటైన తర్వాత ఏపీ వక్ఫ్ బోర్డ్ సభ్యులు మౌలానా దావూద్ పర్యవేక్షణలో, కమిటీ అధ్యక్షుడు సాబీర్ అధ్యక్షతన మొదటి కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం నూర్జహాన్ కళ్యాణమంటపంలో జరిగింది. ముందుగా కమిటీ సభ్యులు తమ ఎంపిక కు పూర్తిగా సహకరించిన కడప శాసనసభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి కి మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ మస్జిద్ మరియు ఖబరస్తాన్ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేయాలని తీర్మానించారు. మస్జిద్ కు సంబంధించిన ఆస్తులు, అద్దె గదులు మొదలగు వ్యవహారాల్లో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని తీర్మానించారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీల్లో రిజిస్టర్లు, రికార్డులు, పత్రాలు పారదర్శకంగా నిర్వహించాలని తీర్మానించారు. స్థానిక ముస్లింలు, మజీద్ సందర్శకులు మెచ్చే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు సాబీర్ తో పాటు ఉపాధ్యక్షులు రిజ్వాన్ హుస్సేన్,కార్యదర్శి షబ్బీర్ హుస్సేన్,ట్రెజరర్ మహమ్మద్ బాషా, సభ్యులు నాసర్ బాష, నాగూర్ భాషా పాల్గొన్నారు.

ఇస్కాఫ్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షులుగా రాజశేఖర్



విశాలాంధ్ర-మదనపల్లి: ఇస్కాఫ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 26,27 తేదీలలో మదనపల్లి శేష సాయి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ మహాసభలకు రష్యా నుంచి మరియు దేశవ్యాప్తంగా ఇస్కాఫ్ సభ్యులు పాల్గొని అనేక తీర్మానాలను ఆమోదించారు. అనంతరం రాష్ట్రస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో అధ్యక్షులుగా ఏ రాజశేఖర్ జనరల్ సెక్రెటరీగా పివిస్ నరసింహులు తోగా శ్రీధర్, రాష్ట్ర సమితిలో 55 మంది సమితి ఆహ్వానితులుగా ఐదుగురు సమితి క్యాండిడేటెడ్ సభ్యులు 5, ఆఫీస్ బేరర్స్ 19 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తీర్మానించారు అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భారతదేశ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొడతాం

సరైన సమయంలో ఉగ్రవాదులకు గట్టిగా బుద్ధిచెబుతాం

టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

విశాలాంధ్ర-మదనపల్లె : భారతదేశ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొడతామని,సరైన సమయంలో ఉగ్రవాదులకు గట్టిగా బుద్ధిచెబుతామని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.ఆదివారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ రాష్ట్రం,అనంత నాగ్ జిల్లా,పెహల్గాం పర్యాటక కేంద్రం వద్ద పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడంతో సుమారు 26 మంది ప్రజలు మృతి చెందారని,యావత్ భారతదేశం అంతా ఖండిస్తోందని తెలిపారు.ఈ దాడి తర్వాత సోషల్ మీడియా వేదికగా ముస్లింలను లక్ష్యంగా అనుచిత పోస్టులు పెట్టడాన్ని ఆయన తప్పుపట్టారు.ముస్లింలు భారతదేశంలో అంతర్భాగమేనని,మత ప్రాతిపదికన దేశం విడిపోతున్న సమయంలో తాము ఇక్కడే ఉంటామంటూ భారతదేశంపై ప్రేమను చాటుకున్నారన్నారు.అంతేకాకుండా పెహల్గాం నందు ఉగ్రవాదులు దాడులకు తెగబడిన సమయంలో ఓ ముస్లిం యువకుడు తన ప్రాణాలను అడ్డుపెట్టి పర్యాటకులను కాపాడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడులకు తెగబడుతున్నారని గతంలో పార్లమెంటుపై దాడి,ముంబై తాజ్ హోటల్ దాడి,పుల్వామాలో సైనికులపై దాడి చేశారన్నారు.ప్రధాని నరేంద్ర మోడీకి పాక్ ఆక్రమిత కాశ్మీరును స్వాధీనం చేసుకునేందుకు ఇది మంచి అవకాశమన్నారు.ఉగ్రదాడిపై మదనపల్లి నాయకులు స్పందించలేదనే విమర్శలను ఆయన తప్పుపట్టారు.ఈ ఉగ్రదాడిని మదనపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క నాయకుడు ఖండిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రతి అంశంపైన తక్షణమే స్పందిస్తారని,ఉగ్రదాడిపై కార్యక్రమాలు నిర్వహించాలని తమను ఆదేశించారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాటకొండ మధుబాబు,పూల మురళి,ఒంటికొండ వెంకటేష్,గండికోట గణేష్ బాబు,రాజన్న,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడికి మానవతా ఆధ్వర్యంలో సన్మానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : నూతనంగా ఏర్పాటైన హాస్పిటల్ కమిటీ సభ్యుడు కొండూరు వెంకట్రామరాజును మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మంచి విలువలతో కూడిన సంస్థ, ఆ సంస్థ చేసే కార్యక్రమాలను వివరించారు. తర్వాత కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రామంలో ఒక పేద కుటుంబాన్ని గుర్తించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని తెలియజేశారు. త్వరలో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం కూడా అందజేస్తామని చెప్పారు. అనంతరం సన్మాన గ్రహీత కొండూరు వెంకటరామరాజు మాట్లాడుతూ మంత్రి నా సేవను గుర్తించి నాకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మీ అందరి సూచనలు సలహాలతో ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవత మండల అధ్యక్షుడు ఎస్.ఎం.డి. షఫీ నాయక్, మనవతా జిల్లా సభ్యులు శివయ్య, రామాంజనేయులు, ప్రతాప్ రెడ్డి, రవి శంకర్, పక్కీరయ్య, విశ్వనాద, టైలర్ రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా సాయంత్రం 3గంటల నుండి 6-30 గంటల వరకు 132వ కెవి మరమ్మత్తుల కారణంగా బద్వేలు, గోపవరం, అట్లూరు బి.మఠం మండలాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణికృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళాయప్ప తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు ఆదివారం నాడు వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధాని ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కన్వీనర్ అరకటవేముల హరినారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాపు రామచంద్రారెడ్డి, మిట్ట పార్థసారథి, రాయలసీమ మైనార్టీ ఇన్చార్జ్ రఫీ, షకీలా భాను, కో కన్వీనర్ గాలి హరిలు పాల్గొన్నారు. ఈ చట్టం ద్వారా ముస్లిం పేదలకు న్యాయం జరుగుతుంది తప్పితే వేరే అంతర్గత వ్యవహారం ఏదీ లేదని, ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టంలో ఉన్నటువంటి విషయాలన్నింటినీ కూడా పొందుపరచి ఒక పాంప్లెట్ ను ఆవిష్కరిచారు. దీని ద్వారా హిందుస్థాన్ లో ఉన్నటువంటి ముస్లిం సోదర సోదరీమణులందరికీ న్యాయం జరుగుతుంది తప్పితే వేరొక అంతర్గత చర్యలు ఏవి లేవని వివరణ ఇచ్చారు. రీజినల్ కన్వీనర్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో ఉన్నటువంటి వారందరూ భారతీయులు కావున భారతదేశానికి ఇబ్బంది కలిగే అంశాల్లో భారతీయులు ఎవరు పాల్గొనాలని ఆయన తెలియజేశారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి సంబంధించి జిల్లా కన్వీనర్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ హిందుస్థాన్ అని పిలవబడే మనమందరం కూడా హిందువులం పురాతన కాలం నుంచి మన సంస్కృతి సంప్రదాయాలను మనం పాటిస్తున్నాం, మన మధ్యలో చిచ్చు పెట్టడానికి పాకిస్తాన్ ఎంత ప్రయత్నించినా మన ఐకమత్యాన్ని ఎవరు చెడగొట్టలేరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి సివి జయలక్ష్మి , జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పొద్దుటూరు పట్టణ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, పట్టణ అధ్యక్షులు వంకధార నరేందర్ రావు, పాలెం కిరణ్ కుమార్, సుధీర్, జిల్లా కార్యదర్శి అరకట వేముల పృథ్వినారాయణ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు ఏబీవీపీ, విహెచ్పి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ ఏకాగ్రత ఉండాలి

- ప్రిన్సిపాల్ శివశంకర్

విశాలాంధ్ర-రాయచోటీ: విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణ ఏకాగ్రతతో పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ విశిష్టాధితిగా డాక్టర్ తులసి కృష్ణ కోరారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం మాక్ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శివ శంకర్, విశిష్ట అతిథిగా డాక్టర్ కె.తులసి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ప్రతి కోర్సు మొదటి సంవత్సరము నుండి ప్రణాళికను సిద్ధం చేసుకుని అకడమిక్ అంశాలతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగంలో మారుతున్న మార్పులను గమనిస్తూ అన్ని అంశాల యందు మెలకువలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థి తన బలాలు, బలహీనతలు తెలుసుకోవడానికి మాక్ పరీక్షలు మంచి అవకాశాన్ని అందిస్తాయని దీనివల్ల ఎక్కడ తక్కువగా ప్రాక్టీస్ చేయాలో, ఏ అంశం పట్ల మరింత శ్రద్ధ చూపించాలో స్పష్టంగా తెలుసుకోగలుగుతామని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పరిసర ప్రాంతాలైన లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సంబేపల్లి, చిన్నమండెం ,సుండుపల్లి, గాలివీడు ప్రాంతాల నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, నిర్వహించిన మాక్ పాలీ సెట్ ప్రవేశ పరీక్షకు 384 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ నందు కంప్యూటర్ సైన్స్,ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ విభాగాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పాలీసెట్ ప్రవేశ పరీక్ష యందు అర్హత పొందిన ప్రతి విద్యార్థికి కళాశాల ఫీజు ప్రభుత్వమే భరిస్తుందని, అకడమిక్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ యందు ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. మాక్ పాలీసెట్ నందు ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆకర్షణీయమైన బహుమతులు, జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిడిఎస్ ల శ్రేయస్సు ముఖ్యం

- సర్కిల్ కార్యదర్శి వెంకట్రామిరెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: తపాలా శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్స్ (జిడిఎస్)శ్రేయస్సే ముఖ్యమని భారతీయ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్రామిరెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం ప్రజా చైతన్య సేవా సంఘం కార్యాలయంలో ఆదివారం జిడిఎస్ ల సమావేశం నిర్వహించారు. గ్రామీణ డాక్ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలు డిపార్ట్మెంట్ టార్గెట్లు తదితర అంశాలపై చర్చించారు. బ్రిటిష్ కాలం నుంచి తపాలా శాఖలో పనిచేస్తున్న జిడిఎస్ లు పని బారెడు జీతం జానడు అన్న చందంగా ఉంది ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జిడిఎస్ లకు కండక్ట్ ఎంగేజ్మెంట్ రూల్స్ చాలా అడ్డంకిగా ఉన్నాయి. గ్రామీణ తపాలా ఉద్యోగులు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కొన్ని పథకాలకు ఇన్సెంటివ్ ఇస్తూ పని భారం లెక్కించడం లేదు. ఈ సమావేశానికి బీటీ పల్లె రామాపురం, వీరబల్లె, మోసాపేట, రాయచోటి, సంబేపల్లి, చిన్నమండెం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని జిడిఎస్ లు పాల్గొన్నారు. సమావేశం అనంతరం అవటాల చెన్నారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా హాజరైన జిడిఎస్ లకు వారి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లకు 63 కుర్చీలు సర్కిల్ కార్యదర్శి వెంకట్రామిరెడ్డి పంపిణీ చేశారు. పంపిణీ చేయడం పట్ల పలువురు జిడిఎస్ లు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లకు అవసరమైనవి అందించడం జరుగుతుందని తెలిపారు.

వైఎస్ షర్మిలపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి: బిజెపి

విశాలాంధ్ర-మదనపల్లె: కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. మదనపల్లెలో ఆదివారం బీజేపీ నాయకులు భగవాన్, బండి ఆనంద్, జర్మన్ రాజు, కిరణ్ కుమార్, నాగరాజా, శ్రీకాంత్, పిల్లాస్వామి నాయక్, తేపల్లి వెంకట్ రాజు తదితరులు స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఎస్సై వెంకట్ శివకుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీని టెర్రరిస్ట్ అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్ షర్మిలపై దేశద్రోహం కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. షర్మిలపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేసి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

మిట్స్‌లో సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్ష

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్డ్ లెర్నింగ్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు. ఈ పరీక్ష లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు కళాశాల ప్రాంగణం లో నిర్వహించారని, ఈ ఆన్లైన్ పరీక్షకు 3,928 మంది నమోదు చేసుకోగా 3793 మంది మూడురోజుల పాటు హాజరు అయినట్లు, 135 మంది గైర్హాజరు అయినట్లు ఆయన అన్నారు. వివిధ సబ్జెక్ట్ లో ఆన్లైన్ పరీక్షల ను యెన్.పీ.టి.ఈ.ఎల్ వారు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్ష ల లో ఉతీర్ణులు అయిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆన్లైన్ సర్టిఫికెట్ ను యెన్.పీ.టి.ఈ.ఎల్ వారు అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తీరును ఖండిస్తున్నాం

ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ మధ్య చిచ్చు పెట్టి కార్మికులపై బెదిరింపు చర్యలను ఖండిస్తున్నామని ఏఐటీయూసీ అనుబంధమైన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నుండి సిఐటీయు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లో చేరారని చేరిన వర్కర్స్ ను తిరిగి ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లో చేయండని గత కొన్ని రోజులుగా వెళ్ళిన వర్కర్స్ తో చర్చలు జరుపుతున్నామని తెలిపారు . ఆదివారం ఏఐటీయూసీ నుంచి సిఐటీయు లోకి వెళ్లిన మున్సిపల్ వర్కర్స్ మున్సిపల్ కార్యాలయం బైట జెండా దిమ్మి కొట్టాలని ప్రయత్నం చేయగా ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ సోమవారం మధ్యాహ్నం వరకు ఆగండి కార్మికులు అందరూ మాట్లాడుకుందాం అని చెప్పగా సిఐటీయు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి అని చెప్పుకుంటున్న రామకృష్ణ ఓబులేసు అనే కార్మికుడిపై దాడి చేశాడన్నారు.అంతలో సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు రావడం తో దౌర్జన్యానికి పాల్పడూ ఎవరు అడ్డం వస్తారో రండి సిఐటీయు జెండా వేస్తాను అని కార్మికులపై దౌర్జన్యానికి పాల్పడ్డాడని తెలిపారు.అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ జోక్యం చేసుకుని ఆదివారం కమీషనర్ లేదు కాబట్టి సోమవారం ఇరు సంఘాల నాయకులు కమీషనర్ తో మాట్లాడి కమీషనర్ అనుమతి తో జెండా దిమ్మి ఏర్పాటు చేసుకోండి అని చెప్పడంతో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ ఎస్ ఐ గారి మాటను గౌరవించి అక్కడ నుంచి వచ్చేశామని తెలిపారు.భరితెగించింది ఏఐటీయూసీ కాదు బరితెగించింది సిఐటీయు, సీపీఎం శ్రీనివాసులు అన్నారు.ఇలాంటి అబద్ధాలు చెప్పడం శ్రీనివాసులు మానుకోవాలని కార్మికుల ఐక్యతకు కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ విజేతలుగా

అన్నమయ్య జిల్లా బాలుర, బాలికల జట్లు

బహుమతులు ప్రధానం చేసిన శాసనసభ్యులు షాజహాన్ బాషా

7

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం సిగిమ్మనపల్లి రోడ్డు నందు గల వశిష్ట పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న 8 వ రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో బాలుర మరియు బాలికల విభాగంలో అన్నమయ్య జిల్లా జట్లు ప్రథమ స్థానంలో నిలిచాయి .పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ గెలిచిన జట్లకు బహుమతులు అందజేయడానికి ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యుడు షాజహాన్ భాష హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాను కూడా చిన్నప్పటి హాకీ కారుడునని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న అనుభవం ఉందని, ఇప్పటికి తాను ప్రతిరోజు ఉదయం క్రీడలు సాధన చేస్తానని తెలిపారు . క్రీడాకారులు ప్రోత్సహించడానికి తాను ఎప్పుడు ముందుంటానని , క్రీడల వలన ఒత్తిడి తగ్గి ఉల్లాసం పెరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం లో 65 క్రీడలు గుర్తించి 3% రిజర్వేషన్ కోటా కల్పించడం ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు వేదికైన వశిష్ట విద్యాసంస్థలను ప్రత్యేకంగా అభినందించారు , బాలుర ప్రథమ స్థానంలో అన్నమయ్య జిల్లా, ద్వితీయ స్థానంలో ఏలూరు, తృతీయ స్థానంలో చిత్తూరు జిల్లా నాలుగో స్థానంలో సత్యసాయి జట్లు సాధించాయి. బాలికలు విభాగంలో ప్రథమ స్థానంలో అన్నమయ్య జిల్లా, ద్వితీయ స్థానంలో చిత్తూరు జిల్లా, తృతీయ స్థానంలో తిరుపతి జిల్లా, నాలుగో స్థానంలో కర్నూలు జిల్లా జట్లు సాధించినట్లు పోటీల నిర్వాహకుడు సరేష్ బాబు తెలిపారు. వశిష్ట విద్యాసంస్థల చైర్మన్ పీవీఆర్ గుప్త మాట్లాడుతూ తెలిపారు రాబోయే కాలంలో మరిన్ని రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నేపాల్ దేశంలో జరిగిన రెండవ ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలలో విజేతగా నిలిచిన భారత జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న మదనపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ యూసఫ్ భాషను ఎంఎల్ఏ మరియు మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు గారు ప్రత్యేకంగా శాలువా పుష్పగుచ్చంతో సన్మానించారు. తమిళనాడు రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల కోసం పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు ను అన్ని జిల్లాల నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ షూటింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, గౌరవాధ్యక్షులు గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి, వశిష్ట యాజమాన్యం ట్రస్టీ యశ్వంత్ , మోటివేషనల్ స్పీకర్ రామ్మూర్తి , గౌరవ అధ్యక్షులు రమణారెడ్డి , డెంటల్ డాక్టర్ అనీల్ , ఆర్ తెలుగు మరియు సుమన్ టీవీ చరణ్ , గురు భాస్కర్ , వ్యాయామ ఉపాధ్యాయులు గురు, బాలాజీ, అంజనప్పా , ఆసిఫ్, భారతి, వివిధ జిల్లాల కార్యదర్శి, కోచ్ ,మేనేజర్లు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మే నెల నుంచి పింఛన్లు అందజేత

టిడిపి నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: వితంతు పింఛన్లు మంజూరు కు కూటమి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం బద్వేల్ పట్టణం మంచూరు సూర్యనారాయణ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 మధ్య పింఛన్లు కోల్పోయిన వారు అర్హులన్నారు. అర్హులైన మహిళలు భర్త మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు, ఆధార్ కార్డు తదితర వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో 30వ తేదీ లోపు అందజేయాలన్నారు. జూన్ నుంచి వారికి పింఛన్ సొమ్ము అందుతుందన్నారు. వితంతువులకు క్రమమైన నెలవారి ఆదాయం లభిస్తుంది. తద్వారా వారు తమ జీవనోపాధిని కొనసాగించగలుగుతారన్నారు.అర్హులైన వితంతువులు సద్వినియోగం చేసుకోవాలని మంచూరు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంధాలయంలో సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వేసవి సెలవుల సందర్భంగా నేటి నుండి జూన్ 6వ తేది వరకు పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రథమశ్రేణి శాఖ గ్రంధాలయం నందు ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ అధికారి ఇబ్రహీం సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలు ఎండలో తిరగకుండా ఉండేందుకు, ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు మరియు మంచి క్రమశిక్షణను అలవర్చుకునేందుకు గాను సమ్మర్ క్యాంప్ ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు వివిధ అంశాలలో అనగా బుక్ రీడింగ్, స్టోరీలిజనింగ్/స్టోరీ టెల్లింగ్/బుక్ రివ్యూ/, స్పోకెన్ ఇంగ్లీష్/ మ్యాథమ్యాటిక్స్ మొదలగు అంశాలలో ఉపాధ్యాయుల చేత ఉచితంగా నేర్పించబడుతుందని అదేవిధంగా క్యారమ్స్ మరియు జిరాఫీ చెస్ ఆడించడం జరుగుతుందని అన్నారు. బుక్ రీడింగ్, స్టోరీ లిజనింగ్/ స్టోరీ టెల్లింగ్ చేయడం వలన పిల్లలకు జ్ఞాన వికాసం కలుగుతుందని, జ్ఞాపక శక్తి పెరుగుతుందని అన్నారు. బుక్ రీడింగ్ హాబిట్ ఏర్పడుతుందని, పుస్తక పఠనం మీద మంచి పట్టు సాధించవచ్చు అని అన్నారు. అదేవిధంగా చక్కని క్రమ శిక్షణ ఏర్పడుతుందని, అనేక ప్రయోజనాలు కలుగుతాయని, కాబట్టి విద్యార్థులు ప్రథమ శ్రేణి శాఖా గ్రంధాలయం నందు నిర్వహించే సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనాలని తెలిపారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా

పోరాటాలకు సిద్ధం కావాలి

ఏఐటియూసి పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ పిలుపు

విశాలాంధ్ర - బద్వేలు : కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను బానిసలను చేసే నల్ల చట్టాలను చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఉద్యమించాలని, మే 1వ తేదీన జరగబోయే 139వ మేడే కార్యక్రమంలో కార్మికులందరూ భాగస్వాములై మన ఐక్యతను పాలక పక్షాలకు తెలిసేలా కదలి రావాలని ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి కూటమి అయిన ఎన్ డి ఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు అనుకూలమైన నల్ల చట్టాలను రూపొందించి కార్పొరేట్ల కార్ఖానాలలో కార్మికులను బానిసలుగా చేసే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నదని, ఇప్పటికే అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి ప్రాణాలు అర్పించి సాధించుకున్న అనేక చట్టాలను నాలుగు చట్టాలుగా గురించి కుదించినదని ఈ చట్టాల కారణంగా కార్మికుల పని గంటలు పెరిగి,వారు ఇంతవరకు సాధించుకున్న ఎనిమిది గంటల పని, కనీస వేతన చట్టాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఈ నిరంకుశ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుడు వ్యతిరేకించాలని మే 1వ తేదీన జరగబోవు మేడే కార్యక్రమంలో బద్వేల్ పట్టణంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని మన ఐక్యతను ప్రభుత్వాలకు తెలిసేలా జయప్రదం చేయాలని వారు కోరారు.

కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల జీవితాలలో వెలుగులు

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: -కూటమి ప్రభుత్వం రాకతో మత్యకారుల జీవితాలలో వెలుగులు నింపడం జరిగిందని రాష్ట్ర రవా ణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్ర సాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో మ త్స్యకారులకు రూ.20,000 సాయం విడుదల చేస్తామని చెప్పిన హామీని నెరవేర్చడం జరి గిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,29,1 78 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరు తోందన్నారు. మత్స్యకా రుల సేవలో పథకాన్ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారం భించడం జరి గిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగింది. దీని వల్ల 1, 29,178మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరింది. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చే యాలని నిర్ణయించడం జరిగింది. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టింది. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షే మం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సు లు అదనంగా ఇవ్వడం జరిగింది. రా ష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందించడం జరుగు తోంది. మత్స్య కారులు చేపల వేట సమయం లో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నాము. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నాం. చేపల ఎగుమతుల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంది. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి. చేపల ఎగుమ తుల్లో మన రాష్ట్రం ముం దువరుసలో ఉంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోంది. ఆం ధ్రప్రదేశ్ నుంచి 32 శాతం మత్స్యసంపద ఎగుమతులు జరుగుతు న్నాయి. మత్స్యఉ త్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపా ధి లభిస్తోంది. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలన్నారు. మనుషు ల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలన్నారు.

కోడూరు ప్రీమియం లీగ్ విజేత తాడిపత్రి

● బహుమతులను పంపిణీ చేసిన భూపేష్
● నిర్వాహకులను అభినందించిన యువనేత

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని వైకోడూరు గ్రామంలో నెల రోజుల పాటు కొన సాగిన కోడూరు ప్రీమియం లీగ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో తాడిపత్రి జట్టు విజేతగా నిలి చింది. ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో కడ ప జట్టుపై విజయం సాధించి తాడిపత్రి జట్టు ట్రోఫీని కైవసం చేసుకుంది. విజేత జట్టుకు రూ.1.50లక్షలు రన్నర్ జట్టుకు రూ.75వేలు నగదు బహుమతులను నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి చేతుల మీ దుగా అందించారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ నెల రోజుల పాటు టోర్నమెం టును నిర్వహించడం కష్టసాధ్యమే అయినప్ప టికీ నిర్వాహకులు ఈ క్రీడలను ఓ యజ్ఞంలా భావించి పూర్తి చేయడం అభినందనీయమ న్నారు. టోర్నమెంటులో పాల్గొన్న 56జట్ల క్రీడా కారులు సైతం గెలుపోటములతో నిమిత్తం లేకు ండా క్రీడాస్ఫూర్తి ప్రదర్శించడం సంతోషకర మన్నారు. పోటీలు దివంగత మాజీ సర్పంచ్ ఎస్.సునంద జ్ఞాపకార్థం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్, సహాయ గణాంక అధికారి కె.చంద్ర ఓబుల్‌రెడ్డితో పాటు నిర్వాహకులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. విందు భోజనం ఏర్పాటు చేశారు.

నేటి నుండి సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రభుత్వ ఉత్త ర్వుల మేరకు ఈ వేసవి సెలవులలో "28-04-2025 నుండి 6-06-2025" తేది వరకు సమ్మర్ క్యాంపు కొండయపల్లె జిల్లా కేంద్ర గ్రంథాలయం కడవ నందు నిర్వహి స్తున్నట్లు జిల్లా కేంద్ర గ్రంథాలయం డిప్యూటీ లైబ్రేరియన్ పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలు ఎండలో తిరగకుండా ఉం డేందుకు ప్రమాదాలకు గురికాకుండా ఉండేం దుకు మంది క్రమశిక్షణను అలవర్చుకో నేందుకు గాను "సమ్మర్ క్యాపు ఒక మంచి కార్యక్రమము" అన్నారు. సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు వివిధ అంశాలలో అనగా/బుక్ రీడింగ్/స్టోరిలిజనింగ్ / స్టోరీ టెల్లింగ్/ బుక్ రివ్యూ / స్పోకెన్ ఇంగ్లీష్ / మ్యాథమ్యాటిక్స్ / (మ్యాథ్స్) మొదలగు అంశాలలో ఉపాధ్యాయు ల చేత ఉచితముగా బోధించబడును (నేర్పిం చబడును) అట విడుపుగా క్యారమ్స్ మరియు జిరాఫీ చెస్ ఆడించబడునన్నారు. బుక్ రీడింగ్ /స్టోరిలిజనింగ్ / స్టోరీ టెల్లింగ్ చేయడము వల న పిల్లలకు జ్ఞాన వికాసం కలుగుతుంది. జ్ఞాప క శక్తి (మెమొరీ) పెరుగుతుంది. బుక్ రీడింగ్ హాబిట్ ఏర్పడుతుంది పుస్తక పఠణము మీదా మంచి పట్టు సాదించవచ్చును చక్కని క్రమ శిక్షణ ఏర్పడుతుంది అనేక ప్రయోజనాలు కలుగుచున్నవి. కాబట్టి విధ్యార్థులుజిల్లా కేంద్ర గ్రంథాలయం కడప నిర్వహించే సమ్మర్ క్యాంప్ పాల్గొనాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే పిఏ వాహీద్‌ను ఉద్యోగం నుండి తొలగింపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి వ్యక్తిగత సహాయకులు వాహిద్ ఉద్యోగాల పేరుతో మహిళను మోసం చేసి పెళ్లి చేసుకోవడంతో పాటు మరో ముగ్గురు అమ్మాయిలను ట్రాప్ చేశాడన్న బాధితుల నుండి ఆరోపణలు ఎదుర్కొంటున్న అతనిని తక్షణం ఉద్యోగం నుండి తొలగించినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరడంతో పాటు, బాధితులకు చట్ట ప్రకారం న్యాయం తప్పకుండా జరుగుతుందని తెలిపారు.

బాటసారుల దాహార్తి తీర్చడమే లక్ష్యం

- రాజంపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-రాజంపేట: బాటసారుల దాహా ర్తిని తీర్చేందుకు తమ వంతు సేవా కార్య క్రమాన్ని చేపట్టడం జరిగిందని రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద హెల్పింగ్ హాండ్స్ వ్యవ స్థాపకులు పలుకూరి వెంకటరమణ ఏర్పా టు చేసిన చలివేంద్రంలో తమ వంతు సహా యంగా ఒక్కరోజు చల్లని త్రాగునీటిని బాట సారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. రానున్న రోజుల్లో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివయ్య నా యుడు, కోశాధికారి సునీల్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు జీవి పి ఆర్ కె రాయల్, శ్రీహరి, నాగేంద్ర, నరసింహ, సుబ్బయ్య, మధు వీరితోపాటు హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు ఎం.సుబ్బరాయుడు, ఎస్. మొలానా, పి.రాధాకృష్ణారెడ్డి ఇ.రామచం ద్రయ్య, ఎన్.శివరాజు, ఎస్.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పెహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: ఈనెల 18వ తేదీన పెహల్గాంలో టూరిస్టులను విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలను బలి తీసుకున్న ఉగ్రవా దులను మట్టు పెట్టాలంటూ పోరుమామిళ్ల పట్టణంలో ఉగ్రముకల దాడిలో చనిపో యిన కుటుంబాలకు నివాళులు అర్పించా రు. పోరుమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ కూడలి నుండి గాంధీ బొమ్మ సర్కిల్ వరకు కొవ్వొత్తులతో చనిపోయిన కుటుంబాలకు నివాళులుగా భారీ ఎత్తున కొవ్వొత్తులర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఉపాధ్యాయ సం ఘాలు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, పెన్షనర్ అసోసియేషన్, ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘాలు, పుర ప్రముఖులు మరియు ప్రజలు స్వచ్ఛందం గా స్వచ్ఛందంగా పాల్గొని కొవ్వొత్తుల ర్యాలీని విజయవంతం చేశారు. ఉగ్ర మూక దాడిలో అసువులు బాసిన టూరిస్టులకు గాంధీ బొమ్మ సెంటర్లో మానవహారంగా నిలబడి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి విజయ జ్యోతి మాట్లాడుతూ కాశ్మీర్ లోని పెహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో 28 మంది ప్రాణాలు కోల్పోయారని అటువంటి ఉగ్రవాదులను ఏరిపారేసి ఉరిశిక్ష వేయాలని భారత ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు తమ ప్రగాఢసానుభూతి తెలియజేశారు. పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ మాట్లాడుతూ పెహల్గాంలో టూరిస్టులపై విచక్షణ రహితంగా ఉగ్రవాదులు దాడి జరిపి 28 మందిని కాల్చి చంపడం హేయమైన చర్యగా భావిస్తున్నానన్నారు. ఉగ్రవాదుల కాలుపులలో అసువులు బాసిన భారత ముద్దుబిడ్డలకు కొవ్వొత్తులతో కన్నీటి నివాళులర్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నామని తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం., సమస్యలు పరిష్కరిస్తా: చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రా జు తెలిపారు. ఆదివారం టిడిపి పార్లమెంటు క్యాంప్ కార్యాలయం నందు వెంకట రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చమర్తి జగన్మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు తమ గ్రామంలోని పలు సమస్యలను చమర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ సమస్యలన్నీ పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు, సీనియర్ నాయకులు గీతాంజలి రమణ, సుధాకర్, మాజీ సర్పంచ్ మన్నేరు లక్ష్మీ నరసయ్య, వరదయ్య, వెంకటస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి వీఆర్వో కాలనీకి చెందిన అరవేటి ఓబులేసు ప్రమాదవశాత్తు బైక్ మీద నుంచి పడి చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న తోట్లపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మైదుకూరు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షులు , యత్తపు ఈశ్వర్ రెడ్డి. అరవేటి ఓబులేసు,పార్దివ దేహానికి నివాళులు అర్పించి. బాధిత కుటుం బాన్ని పరామర్శించారు, తెలుగుదేశం పార్టీ. కుటుంబానికి అన్ని విధాల అండ దండగా ఉంటుందని భరోసా ఇచ్చారు,టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల యువనాయకుల. కానాల మల్లికార్జునరెడ్డి ఆదే శాల మేరకు. వెంటనే స్పందించిన మైదుకూ రు తెలుగు యువత ఉపాధ్యక్షులు యత్తపు ఈశ్వర్ రెడ్డి,దహన సమస్కారాల నిమిత్తం, భాధిత కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.